జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 23 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 7

## గురువుల సేవలు ఆదర్శప్రాయం...ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, ఏప్రిల్. 22, (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవలందించి పదవీవిరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు మద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, తెలుగు ఉపాధ్యాయురాలు దగ్గుల సుజాతకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు అందించిన సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, తమ సేవాకాలంలో అనేక మంది విద్యార్థులను మంచి మార్గంలో నడిపించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులను

మిగతా 2 లో...





# మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

- హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- 15 కోట్ల55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టేకులపల్లి,ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి రెవెన్యూ, గృహ నిర్మాణ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు.మండలంలో ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. మహిళలు హరతులతో స్వాగతం పలికారు. ఆర్ సి పేట గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్యలను కోరం సురేందర్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్గా ఎన్నికైన ఖాదర్ బాబుని వారి నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు.పర్యటనలో భాగంగా మండలంలో 15 కోట్ల55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. మొక్కంపాడ్ – పూబెల్లి గ్రామాల మధ్య రోడ్డు &బ్రిడ్జి నిర్మాణానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో ద్వారా 8 కోట్ల 75 లక్షల రూపాయలతో మంత్రి శంకుస్థాపన చేశారు. మద్రాస్ తండా –మేలమడుగు గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు ఐటీడీఏ ఆధ్వర్యంలో ద్వారా 6 కోట్ల 80 లక్షల నిధులతో కుడిన అభివృద్ధి పనికి శంకుస్థాపన చేశారు. కోయ గూడెం గ్రామం నందు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

మిగతా 2 లో...

## సాగునీటి కల సాకారం దిశగా తుమ్మల అడుగులు



- సీతారామ ప్రాజెక్టు కాల్వ పనుల పరిశీలన.. అధికారులకు దిశానిర్దేశం
- కమలాపురం నుంచి తొట్టి పంపు వరకు పనుల తనిఖీ
- రైతులకు త్వరితగతిన నీరు అందించాలన్న సూచన

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధికి అనుసంధానంగా సాగుతున్న సీతారామ ప్రాజెక్టు పనులను మంత్రి తుమ్మల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని కమలాపురం నుంచి అన్నపురెడ్డిపల్లి మండలంలోని తొట్టి పంపు వరకు సుమారు 20 కిలోమీటర్ల మేర కొనసాగుతున్న కాల్వ నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, అధికారులతో కలిసి తనిఖీ చేశారు.పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న మంత్రి తుమ్మల, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్ణయించిన గడువులోపు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కడైనా భూసేకరణ,సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. కాల్వ నిర్మాణ పనుల వేగాన్ని

మిగతా 2 లో...

## భద్రాచలం డీఎల్ ఈడీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

- ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయాల్లో దరఖస్తులు లభిస్తాయి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22 , ప్రజాజ్యోతి,** భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ గిరిజన డీఎల్ ఈడీ కళాశాలలో రెగ్యులరు డీఎల్ ఈడీ కోర్సులో ప్రవేశంకు 2026-28 విద్యా సంవత్సరంకు గాను 2026-28 విద్యా సంవత్సరమునకు గాను రాష్ట్రంలోని జెన్సీ ప్రాంత గిరిజన అభ్యర్థుల నుంచి నేరుగా దరఖాస్తులను కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తం 50 సీట్లు కలవని, కళాశాలలో ప్రవేశానికి అర్హతలు తెలంగాణకు చెందిన

మిగతా 2 లో...

# ఈత జాగ్రత్త...!

- ఉత్సాహం చాటున పొంచి ఉన్న ప్రమాదం
- చిన్నారులు, యువకులకు అవగాహన తప్పనిసరి...!
- అలర్ట్ గా ఉండాలని పోలీస్ శాఖ సూచన



**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, వంకల్లో పిల్లలు ఈత కొట్టుతుండడం సహజం... చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు. వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు.. సరదా కోసం ఇంకొందరు.. ఈత నేర్చుకోవడానికి మరి కొందరు వెళ్తుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైన ఉంది. సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాల్సి ఉంటుంది. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదం కాకుండా... సరదా అవుతుంది. బావుల్లో జలసమాధి

మిగతా 2 లో...

## సాగునీటి కల సాకారం దిశగా తుమ్మల అడుగులు





(మొదటి పేజీ తరువాయి...)

మరింత పెంచాలని, ప్రతి దశను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు. రైతులకు త్వరితగతిన ప్రాజెక్టు ప్రయోజనాలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతులకు శాశ్వత ప్రయోజనం కలుగుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. సాగునీటి వసతులు మెరుగుపడితే వ్యవసాయ ఉత్పత్తి పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టుల పూర్తి దిశగా కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచలం డీఎల్ ఈడీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి...)

అభ్యర్థులు, ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన అభ్యర్థులై ఉండాలని, మే/జూన్ 2026 కానీ అంతకు ముందు కానీ ఇంటర్మీడియట్ పాసై కనీసం 45 శాతం మార్కులు సాధించి ఉండాలని, సంబంధిత ఇంటర్మీడియట్ పరీక్షలో సాధించిన మెరిట్ ని బట్టి ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారము మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికే సీట్లు రిజర్వు చేయబడ్డాయనిని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో ప్రవేశానికి ప్రాస్పెక్టస్, దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని, ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయంలలోను, గిరిజన డి ఎల్ ఈ డి కళాశాల భద్రాచలం నందు ప్రోస్పెక్టర్స్ మరియు దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు. దరఖాస్తు పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు తమ సొంత అడ్రస్ గల కవర్ (రు.10/-స్టాంపుతో)ను ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలంకు పంపి పొందవచ్చునని, దరఖాస్తు, ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగా చదివి దరఖాస్తుని సక్రమంగా పూర్తి చేసి వచ్చేనెల 11 వ తారీకు వరకు సమర్పించాలని ఆయన కోరుతూ అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడునని అన్నారు. మరిన్ని వివరాలకు 9959575539, 8639084543, 8309972776 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## గురువుల సేవలు ఆదర్శప్రాయం - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



(మొదటి పేజీ తరువాయి...)

శాలువాలతో సన్మానించి స్మారక చిహ్నాలను అందజేశారు. వారి మిగిలిన జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన





(మొదటి పేజీ తరువాయి...)

అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతతో వంతెనను నిర్మించాలని వారు సూచించారు. నాణ్యతలేని బ్రిడ్జిలు ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దు. అటువంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని వారు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తిచేసి రెండు నెలల్లోనే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టేకులపల్లి మండలం ప్రజలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా వున్నాడుఅని వారు అన్నారు. అభివృద్ధి పనుల్లో ఏ పనికైనా నేను ముందు ఉంటానని వారు తెలిపారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ , ఐటీడీఏ పిఓ రాహుల్, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆర్డీఓ మధు, అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి, ఎంపీ ఓ గణేష్ గాంధీ, డీఎస్పీ వెంకన్న బాబు ,సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్సై పి. శ్రీనివాస్ రెడ్డి , ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర రావు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, లక్కినేని శ్యాంబాబు , ఆయా శాఖల సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత జాగ్రత్త...!



(మొదటి పేజీ తరువాయి...)

అవుతున్న ఘటనలు లేకపోలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలకంటే అధికంగా నమోదు కావడంతో వేసవి సెలవుల్లో సేద తీరేందుకు యువత, చిన్నారులు నది తీర ప్రాంతాలు, చెరువులు, బావుల వైపు ఈత కోసం వెళ్తుంటారు. ఈతకు వెళ్లే వారందరికీ తాము వెళ్లే జలాశయం, వాగులు, వంకలు, చెరువులు, కాలువలలో ఉండే బందరాళ్లు లోతైన నూతులు తెలియకపోవటం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇక తల్లిదండ్రులకు నీటిగా గండాలు నిద్రలేకుండా చేస్తున్నాయి.

### ››› క్షణకాలంలో...

ఈత విషయంలో క్షణకాలంలో ప్రాణాలు కోల్పోతుంటారు. చాలా ప్రమాదాల్లో బాధితుడి ప్రాణాలు కాపాడడానికి కొంత సమయం ఉంటుంది. దీనిని వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారు. కానీ నీటిలో మునిగిపోతున్న వారికి ఈ అవకాశం లేదు. నీటిలో మునిగిన వ్యక్తి 2, 3 నిమిషాల కంటే ఎక్కువ సేపు గాలి పీల్చు కోకుండా ఉండలేడు. ఈలోపు ప్రాణాలు కాపాడుకునేందుకు మూడుసార్లు పైకి లేస్తాడని ఇలా జరిగే సమయంలోనే ఎవరైనా గుర్తించి కాపాడితే బయటపడతాడని ఆ తర్వాత బయటకు తీసిన ప్రాణాలు మిగిలే అవకాశాలు తక్కువని వైద్యులు చెబుతున్నారు.

### ››› అప్రమత్తత అవసరం

వేసవి మొదలైందంటే చాలు పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బదులు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం నుండి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గర లోని చెరువులు, వాగులు, వంకలు, బావుల వద్దకు ఈతకు వెళ్తుంటారు. వీరిలో చాలా మంది వారికి ఈత జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై రాకపోయినా స్నేహితులు దిగారనో.. ఏమీ కాదన్నా ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా నిఘా వేసి ఉంచాలి. ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబ్లు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్ లు దగ్గర ఉంచాలి. చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించవద్దు.

### ››› జాగ్రత్తలు ఇలా..

నిపుణులైనా శిక్షకుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్న స్విమ్మింగ్ పూల్ లో ఈత నేర్పించాలి. చిన్నారులను స్విమ్మింగ్ పూల్ వద్ద ఒంటరిగా వదిలి ఉండకూడదు. సేఫ్టీ రింగ్స్, ఈత సరదా విషాదం కాకూడదు రోప్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఫిట్స్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈతకు వెళ్ళరాదు. వాంతులు, జ్వరం వంటివి ఉన్నప్పుడు స్విమ్మింగ్ చేయకూడదు. పురాతన బావులు, చెరువుల్లో కర్రలు, రాళ్లు ఉంటాయి. తొందరపడి దూకితే అవి పొడుచుకొని మృత్యువాత పడే అవకాశం ఉంది. సెలవులు ముగిసే వరకు పిల్లలను ఒక కంట కనిపెట్టడం మంచిది, పిల్లలు పోటీలు పడి కాలువలు, బావుల్లో దూకడం, ఒకరినొకరు నీటిలో ముంచుకోవడం, దాగుడు మూతలు ఆడడం వంటివి చేయకుండా చూసుకోవాలి. నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట ఈత కొట్టరాదు. నడుము లోతు నీరు ఉండి ప్రవాహం లేని చోట మాత్రమే నేర్చుకోవాలి. ఈత కొట్టే సమయంలో వర్షం పడితే బయటకు రావాలి.

## ఈత సరదా విషాదం కాకూడదు:

### యు. వెంకన్న బాబు, డీఎస్పీ, ఇల్లందు



వేసవికాలం పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకూడదు. పిల్లలు ఎండ వేడి నుండి సేద తీరేందుకు ఈత కొరకు జలాశయాలు, చెరువులు, కాలువలు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదాలను గుర్తించి తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఈతరాని వారు తల్లితండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలి. ఏది ఏమైనా వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించడం తప్పనిసరి.

# ఎర్రగుంటలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

- పర్యావరణ నినాదాలతో విద్యార్థుల ర్యాలీ
- వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహణ






**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పర్యావరణ పరిరక్షణ నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రగుంట ప్రధాన కూడలిలో ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని, జ్యూట్ బ్యాగులు వినియోగించాలని తెలియజేస్తూ పర్యావరణ నాటిక ప్రదర్శించారు.ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా రాగి, స్టీల్, మట్టి పాత్రలను వినియోగించాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సున్నం నాగభూషణం మాట్లాడుతూ కిరాణా దుకాణదారులు, కూరగాయల వ్యాపారులు, చిరు వ్యాపారులు ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను వాడకూడదని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎర్రగుంట ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్, గ్రామ పెద్దలు వేముల రమణ, సయ్యద్ అహ్మద్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, సునంద రెడ్డి, శాంత కుమారి, రాజ్యలక్ష్మి, బి. వెంకటేశ్వర రావు, బాలు, వసంత, ప్రమీల రాణి, సుశీల, పద్మ, మోతీలాల్, జయరాం, శ్రీనివాసరావు, ఖా సీం, గ్రామస్తులు, విద్యార్థులు, దుకాణదారులు, ప్రయాణదారులు పాల్గొన్నారు.

## మలేరియా జ్వర లక్షణాల గుర్తింపు సర్వే



**టేకులపల్లి,ఏప్రిల్22,ప్రజాజ్యోతి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్,మండలం వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆదేశానుసారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆధ్వర్యంలో వైద్య బృందం బుధవారం టేకులపల్లి మండలంలోని గుత్తి కోయ గుంపు గ్రామాలైన మోట్లగూడెం,సిద్ధారం నాగారపు జోగులల్లో మలేరియా జ్వర లక్షణాల గుర్తింపు సర్వే చేయడం జరిగింది.మలేరియా ప్రభావితం అధికంగా ఉన్న ఈ గుంపులలోని ప్రజలు తరచుగా చత్తీస్ ఘడ్ ఒరిస్సా రాష్ట్రాలు వెళ్లి రావడం వల్ల మలేరియా కేసులు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్న ధరిమిలా ముందస్తు మలేరియా నివారణ చర్యలలో భాగంగా తరచుగా మలేరియా గుర్తింపు సర్వేలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరి నుంచి రక్త నమూనాలు సేకరించడం, త్వరితగతిన మలేరియా నిర్ధారణ ఫలితాలు ఇచ్చే రక్త పరీక్షల ద్వారా మలేరియా గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మలేరియా వ్యాధి లక్షణాలపై దానిని నిర్లక్ష్యం చేస్తే వచ్చే ప్రాణాపాయం పై ప్రజలకు అవగాహన కల్పించి ఏమాత్రం మలేరియా లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం వహించకుండా వెంటనే పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకొని,నీటి నిల్వలు లేకుండా చేసుకొని ప్రభుత్వం అందజేసిన దోమతెరలు వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి జాబిశెట్టి శ్రీనివాసరావు, మలేరియానోడల్ ఆఫీసర్ నాగు బండి వెంకటేశ్వర్లు,నాగలక్ష్మి,పల్లె దవాఖాన వైద్యురాలు చందన, శైలజ,స్రవంతి,ధనసరి రాంబాబు, కవిత సారమ్మ, విజయలక్ష్మి, లక్ష్మీదేవి,సింగరేణి నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిజం అజయమైనది

- బిజెపి పాలనలో ప్రశ్నించే ప్రతి గొంతుక అర్బన్ నక్సలైట్




**టేకులపల్లి,ఏప్రిల్22,ప్రజాజ్యోతి:** సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లిలో కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు అధ్యర్యంలో సిపిఐ ఎంఎల్ జెండాను ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జ్య ఎగుర వేశారు.అనంతరం. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిజం అజయమైనదని పేద ప్రజలు ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని దీనిని నిర్మూలించడం కోసం పాలకులు శత విధాల ప్రయత్నం చేస్తున్నారని అయినా తారతమ్యాలు లేని సమాజం ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కనుక పాలకులు, కమ్యూ నిజాన్ని నిర్మూలించాలంటే ముందుగా పేదలు లేని దేశంగా మార్చాలని వారు పేర్కొన్నారు. దేశంలో సమానత్వం తో జీవించిన ప్పుడే అది సాధ్యమవుతుందని వారు అన్నారు. ఆకలి కేకలు ఉన్నంతవరకు, పేదలు ఉన్నంతవరకు కమ్యూనిజం ఉండి తీరుతుందని వారు అన్నారు. పాలకులు ప్రశ్నించే ప్రతి వాడిని అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా దేశ ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు దేశ పౌర సమాజం నిరసనగలం ఇవ్వాలని వారు సమాజానికి పిలుపునిచ్చారు.పేద ప్రజల కోసం ఉద్యమించి అశులు బాసిన కాచినపల్లి అమరవీరులకు విప్లవోద్యమంలో అమరులైన అమరవీరులందరికీ విప్లవ జోహార్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్యహర్జ్య,ఎట్టి నరసింహారావు, గుగులోత్ రామచందర్,బానోత్ వెంకట్రాం, ధరావత్ పాండ్యా, కొడెం రవి,తోటకూరి సతీష్,బోడ మంచా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



**టేకులపల్లి,ఏప్రిల్22, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం తుమ్మలచేలక ఎంపిపిఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.5వ తరగతి విద్యార్థులకు, గురుకులంలో సిటు సాదించినా 4వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పూల్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బద్దుతండ సర్పంచ్ బానోత్ నరేష్, టీజీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ హాజరై,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు అన్నారు. మొదటి తరగతి నుంచి ప్రతి ఒక్క విద్యార్థి మంచి అలవాట్లతో క్రమశిక్షణ పాటించి బాగా చదవాలని విద్యార్థులకు వారు సూచించారు. ప్రతిరోజు ప్రభుత్వం ఇచ్చిన సమయం ప్రకారం విద్యార్థులకు స్టడీ అవర్స్ ఉంటాయి అని వారు అన్నారు. విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేమపాయాయతో చూసుకుంటారని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిస్తే మీ ఊరికి మీ తల్లిదండ్రులకే కాకుండా మీ ఉపాధ్యాయులు కూడా మంచి పేరును తెచ్చిపెడుతుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ సుభద్ర, ఉప సర్పంచ్ భూక్య కాంతారావు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ నాగయ్య, గ్రామ పెద్దలు ఈసం చంటి, మండల కన్వీనర్ ప్రసాద్, శంకర్, సిఆర్పి బాదావత్ భాస్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో ఘనంగా చలివేంద్రం ప్రారంభం

- తాగునీరు అందించి వారి దాహాన్ని తీర్చడమే లక్ష్యమని చెప్పారు. మేయర్ గణేష్
- వందలాది మంది రాకపోకలు జరిగే ప్రదేశం. సుజాత నగర్
- ప్రజల దాహం తీర్చే సేవా కార్యక్రమఓ.




**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 22 :** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్‌లో ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే చలివేంద్రం కేంద్రాన్ని కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహం తీర్చే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి , 22వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పవతి , అలాగే సిపిఐ, సిపి ఎం కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ సుజాతనగర్ సెంటర్ ప్రాంతం రోజూ వందలాది మంది రాకపోకలు జరిగే ప్రదేశమని, ఇలాంటి ప్రాంతాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి, వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, పాదచారులకు, వాహనదారులకు దాహార్తి తీర్చే విధంగా వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది ప్రజలకు తాగునీరు అందించి వారి దాహాన్ని తీర్చడమే లక్ష్యమని చెప్పారు.ప్రారంభోత్సవంలో భాగంగా ఆయన స్వయంగా ఒక గ్లాసు నీటిని మరొకరికి అందిస్తూ, "ఇకనుంచి ఈ చలివేంద్రం మనందరి దాహాన్ని తీర్చే సేవా కేంద్రంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని, వేసవి కాలంలో ఇది ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ప్రజలలో సేవాభావాన్ని పెంపొందించే విధంగా సాగగా, స్థానికులు ఈ చలివేంద్ర ఏర్పాటును అభినందించారు.

## దీర్ఘకాలిక ప్రజాయుద్ధమే భారత్ విముక్తి మార్గం: ఆవునూరి మధు



**ఆళ్ళపల్లి. ఏప్రిల్22. ప్రజాజ్యోతి:** లెనిన్ జయంతి సిపిఐ(ఎం-ఎల్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆళ్లపల్లి, మర్కోడు సెంటర్లలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొన్నారు. పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజం-లెనినిజం, మావో ఆలోచనా విధానంతో కూడిన ప్రజాయుద్ధమే సరైన మార్గమని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఏజెన్సీ భూములను అప్పగిస్తోందని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని విమర్శించారు. 1969లో స్థాపించబడిన ఈ పార్టీ గోదావరి లోయలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సాధించిందని గుర్తుచేశారు.చంద్రన్న వర్గం మాస్ లైన్ పార్టీకి చెందిన కొమరం సత్యనారాయణ, ఈశ్వరోజు బుచ్చిరాజం, పూసం రాంబాబు తదితరులు మాతృ సంస్థ న్యూడెమోక్రసీలో చేరారు.బట్టు ప్రసాద్ (మండల కార్యదర్శి), మెస్సు గోపాల్ (డివిజన్ నాయకులు), కొక్కు సారంగపాణి (ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు), సర్పంచ్ జరుపుల కిషన్. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం



**చర్ల, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం చిన్నమిడిసలేరు గ్రామంలోని వన్ అండ్ టూ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, విజయలక్ష్మి, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రాచలం డిపో ఎదుట కార్మికుల నిరవధిక సమ్మె

- స్తంభించిన రవాణా
- ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22 , ప్రజాజ్యోతి,** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా బుధవారం భద్రాచలం డిపో ముందు కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో భద్రాచలం డిపో నుంచి వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ముఖ్యంగా సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని కార్మికులు స్పష్టం చేశారు. సమ్మెను పురస్కరించుకొని కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా రవాణా వ్యవస్థను గాలి కొదిలేసిందని, గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు జీవో జారీ చేసినా, ప్రస్తుత ప్రభుత్వం దాని అమలును పక్కన పడేసిందన్నారు. ఇప్పటికైనా మొండివైఖరి వీడి ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలి అని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న రెండు పే-స్కేళ్లను వెంటనే అమలు చేసి, బకాయిలను చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు వేతనాలు అందించాలని, రిటైర్డ్ ఉద్యోగుల కష్టాలు: పదవీ విరమణ చేసిన కార్మికులకు అందాల్సిన ఏరియర్స్, గ్రాడ్యుటీని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నమిడిసిలేరులో బడిబాట ర్యాలీ

**చర్ల, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం చిన్నమిడిసిలేరు గ్రామంలోని ఏం పీ పీ ఎస్ పాఠశాలలో వచ్చే 2026–2027 విద్యా సంవత్సరానికి ముందుగా విద్యార్థుల నమోదు పెంపుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో బడి ఈడు పిల్లలను గుర్తించేందుకు 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఎస్ఎస్ఎస్ రవికుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రజనీ, చంద్రకళ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించి, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి, పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.




# ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలి

- భద్రాచలం ఐటీడీఏ ఏసీ ఎంవో రమేష్ వెల్లడి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**
భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలని భద్రాచలం ఐటీడీఏ ఏసీఎంవో రమేష్ వెల్లడించారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలోని జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎస్సీఈఆర్పి లతో ఈ విద్యా సంవత్సరంలో చేపట్టవలసిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా జిపిఎస్ పాఠశాలల పర్యవేక్షణ పగడ్బందీగా ఉండాలని, ముఖ్యంగా జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలను గుర్తించాలన్నారు. బడి బాట కార్యక్రమంలో పాఠశాలలకు విద్యార్థులు వచ్చే విధంగా తల్లి దండ్రులను ఒప్పించి వచ్చేలా చూడాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీస అవసరాలను గుర్తించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకి వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాల గురించి చర్చించాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పనితీరు మెరుగుపరుచుకోవడానికి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఉద్దీపకం ప్రోగ్రాం మరియు కాంప్లెక్స్ సమావేశాన్ని ఏ విధంగా నిర్వహించాలో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్కూల్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్స్ ను ఏ విధంగా సద్వినియోగ పరుచుకోవాలో సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించి నిధులు వృధా కాకుండా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఐటీడీఏ పరిధి లో పనిచేస్తున్న ప్రాథమిక పాఠశాలల యొక్క పనితీరును మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గురించి కులంకషంగా చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాల వివరాలు సేకరించి అధికారులకు నివేదికలు పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారి గోపాలరావు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22 , ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామ వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్య దారణ, వేద ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు.

## ఘనంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత పరిచయ కార్యక్రమం



**కొత్తగూడెం, ఏప్రిల్ 22 ( ప్రజాజ్యోతి )** ఈసీ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత పరిచయ కార్యక్రమం బుధవారం లైబ్రరీ హాల్‌లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముధలకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని పుష్పగుచ్ఛంతో సత్కరించారు. బెంచ్–బార్ సమన్వయం ప్రాముఖ్యతను అధ్యక్షుడు వివరించగా న్యాయమూర్తి తన ప్రసంగంలో వృత్తి నైతికత, కోర్టు క్రమశిక్షణపై దృష్టి సారించారు. బెంచ్, బార్ మధ్య పరస్పర గౌరవం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ సాజహాన్ పర్వీన్, కాటూరి సంజీవరావు, గడిపల్లి మహేష్, గడదాసు నాగరాజు, బానోత్ దేవదాస్, నకరాకంటి ఉమ, మల్లెల ఉషారాణి, జివికె మనోహర్, గణేష్ బాబు, పలివేల సాంబశివరావు, నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణ, ఉదయ్ భాస్కర్, రమేష్ కుమార్ మక్కడ్, వేల్పుల సుధాకర్, కసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న రామాలయంలో దర్శనాల నిలిపివేత




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22 , ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఈ నెల 26న భక్తులకు దర్శనాలు ఉదయం సమయంలో నిలిపివేసి, మధ్యాహ్నం 3 గంటల నుంచి దర్శనాలు ఉంటాయని దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు తెలిపారు. రామాలయ అభివృద్ధి పనుల్లో భాగంగా చుట్టు ఆలయాల్లో ఉత్సవమూర్తులను రంగనాయకుల గుట్టపై ఉన్నధ్యాన మందిరంలోకి, ఆండాళ్లమ్మవారు, లక్ష్మీతాయారు అమ్మవారిని ప్రధాన దేవాలయంలోని ముఖ మండపంలో తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 25న కళావాహన కార్యక్రమం వైదిక పెద్దలు నిర్వహించనున్న సందర్భంగా ఉదయం ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలు, దర్శనాలు నిలిపివేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఈ విషయంను భక్తులు గమనించాలని కోరారు.

## చర్ల, దుమ్ముగూడెం మండలాలకు 23 బోర్లు మంజూరు

- రాజ్యసభ ఎంపీ వద్దిరాజు నిధుల కేటాయింపు





**భద్రాచలం టౌన్, ఏప్రిల్, 22 , ప్రజాజ్యోతి,** ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన గూడెల్లో నీటి ఎద్దడి సమస్యకు బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరిష్కారం చూపారు. తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అక్కడి గిరిజనులకు చేతిపంపుల ద్వారా మంచి నీటిని అందజేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎంపీ రవిచంద్ర స్పందించి తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో రెండు మండలాల్లో 23 మంచినీటి బోర్లు మంజూరు చేశారు. వీటిలో దుమ్ముగూడెం లో 15, చర్లలో 8 బోర్లు ఉన్నాయి. ఈ మేరకు బోర్ల నిర్మాణానికి అయ్యే రూ.35 లక్షలు విడుదల చేశారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా సత్వరమే బోర్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. తాము అడిగిన వెంటనే బోర్లు మంజూరుతో పాటు నిధులు విడుదల చేసినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల మధ్యలో ఉంటే... వారే గుండెల్లో పెట్టుకుంటారు

- ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు
- ప్రజల శ్రేయస్సే లక్ష్యం
- ప్రజాప్రతినిధులు సేవా భావంతో పనిచేయాలి
- వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు: రాష్ట్ర మంత్రి పొంగులేటి










**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** ప్రజాప్రతినిధులుగా గెలిచినవారు నిత్యం ప్రజల మధ్యలో ఉంటే ఆ ప్రజలే వారిని గుండెల్లో పెట్టుకుంటారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఇల్లందులో రాష్ట్ర మంత్రి పొంగులేటి విస్తృతంగా పర్యటించారు. ముందుగా మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తడికమల్ల భాగ్యమ్మ, కోడిమల్ల లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన చైర్ పర్సన్ ఛాంబర్ ను ప్రారంభించి, చైర్ పర్సన్ కిరణ్ మిత్రకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో నూతన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే లక్ష్యమన్నారు. ప్రజాప్రతినిధులుగా గెలిచిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సేవాభావంతో పనిచేయాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇల్లందు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఎన్నికల వరకే రాజకీయాల ప్రస్తావన ఉంటుందని, తర్వాత రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం సంబంధం పెంచుకుంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అనుభవం లేదని భావించకుండా అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ అధికారులు సైతం వారంలో ఒకరోజు ఉదయం లేదా సాయంత్రం ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 200 నుంచి 700 ఓట్ల మెజారిటీతో గెలుపొందారన్నారు. కొత్తగా వార్డు కౌన్సిలర్లు ప్రతి వార్డులో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో నీటి సమస్యలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖ ఫీడింగ్ రవీందర్ నాథ్, తహసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీఓ ధన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ గణేష్, డిఎస్పి యు వెంకన్న బాబు, వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, మునిసిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పని వేళలు మార్చండి మహాప్రభో....

- ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా
- దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని పరిస్థితి : గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.డి.నాసర్ పాషా
- ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ కు వినతిపత్రం

**మణుగూరు, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి ):** అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఎండలు మండిపోతున్నాయి, కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చండి మహాప్రభో... అంటూ ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో బుధవారం ఏరియా జిఎం కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.డి.నాసర్ పాషా మాట్లాడారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని సామెత చందంగా మణుగూరు ఏరియా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. ఐ.ఎఫ్.టి.యు విజ్ఞప్తి మేరకు ప్రతీ ఏటా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేసవికాలంలో కొన్ని రోజులపాటు ఉదయాన్నే పనులు ప్రారంభించి మధ్యాహ్నం ఎండ తీవ్రత పెరిగే సమయానికి పనులు ముగించే విధంగా వెసులుబాటు కల్పించే వారిని చెప్పారు. కానీ ఉత్పాదక రంగంలో ఎండలో నిలబడి పని చేసే పారిశుద్ధ్య, ఉద్యానవన, రోడ్స్ క్లీనింగ్ లాంటి విభాగాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రత దృష్ట్యా కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని ఏరియా జిఎం కు వినతి పత్రం అందజేశామని అందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. కానీ సంబంధిత అధికారులు పనివేళల గురించి మాట్లాడితే టైం పాస్ చేస్తూ... సంబంధిత కాంట్రాక్టర్లు దరఖాస్తు చేసుకుంటేనే పనివేళలు మార్పు అమలు ఆలోచిస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. వేసవికాలంలో ఇతర ప్రాంతాల ఉష్ణోగ్రతల కన్నా కోల్ బెల్ట్ ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఎండల్లో రోడ్లపై పనిచేయడం అనేది ఇబ్బందితో కూడుకున్న పరిస్థితి అని, వారి గోస గమనించాలని భగ్గుమన్నారు. యాజమాన్యానికి, కార్మిక సంఘాలకు ఉన్న సత్సంబంధాల రీత్యా మణుగూరు ఏరియాకు ఉన్న ప్రత్యేకతను మానవతా దృక్పథంతోఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు కుంటా రవి, కె.వీర్రాజు, సమ్మయ్య, కే.గురుమూర్తి, కురం నాగేశ్వరరావు, వెంకటనారాయణ, భావు సింగ్, ఎస్.కె.రజబ్ అలీ, రంగయ్య, నరసింహారావు, కమల, ఉపేంద్ర, నానమ్మ, నందిని, స్వాతి, రమణ, మంగ, కుమారి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం డిపో వద్ద హైటెన్షన్.. ఆర్టీసీ సమ్మె తీవ్రం



**కొత్తగూడెం, ఏప్రిల్ 22 ( ప్రజాజ్యోతి )**ఆర్టీసీ కార్మిక సంఘాల పిలుపు మేరకు అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభమవడంతో కొత్తగూడెం డిపో వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బుధవారం తెల్లవారుజామున డిపోకు చేరుకున్న కార్మికులు, సంఘాల నాయకులు ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులు, పోలీసుల మధ్య వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు పలువురిని అరెస్టు చేసి చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులతో సమ్మెను అణచివేయాలని చూడటం దుర్మార్గమని నాయకులు మండిపడ్డారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అరెస్టులు చేసినా వెనకడుగు వేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరి వల్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుల భాస్కర్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, లక్ష్మీనారాయణ, షాహీమ్, కైసర్, షమీమ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైతు సంఘం రాష్ట్ర మహాసభలు




**కొత్తగూడెం, ఏప్రిల్ 22 ( ప్రజాజ్యోతి )**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 23, 24, 25 తేదీల్లో కొత్తగూడెంలో జరగనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ తెలిపారు. మహాసభలకు డిల్లీ రైతు ఉద్యమ నేతలు, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు అశోక్ దావలే, ప్రధాన కార్యదర్శి విజ్జు క్రిష్ణన్ తదితరులు హాజరుకానున్నారు. మంచికంటి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సమస్యలైన భూమి హక్కులు, సాగునీరు, కనీస మద్దతు ధరలు, రుణమాఫీ, రైతు భరోసా, అటవీ హక్కులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిపి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సెమినార్లు నిర్వహిస్తామని చెప్పారు. ఈ మహాసభల్లో ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం సహా పలువురు నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలసూత్రం శివరాం ప్రసాద్, మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు సత్యనారాయణ, అన్నవరపు కనకయ్య, కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, లిక్కి బాలరాజు, కున్సోత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన రెజ్లర్ వెంకట ప్రసాద్ కు పరామర్శ



**కొత్తగూడెం, ఏప్రిల్ 22 ( ప్రజాజ్యోతి )** జాతీయ స్థాయి రెజ్లింగ్ క్రీడాకారుడు వెంకట ప్రసాద్ ను జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి పరామర్శించారు. గత నెల ఛత్తీస్ గఢ్ లో జరిగిన కేలో ఇండియా ట్రైబల్స్ రెజ్లింగ్ పోటీల్లో గాయపడిన ఆయన ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. రాయపూర్ లో శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న డి.వై.ఎస్.ఓ. వైద్య నివేదికలను పరిశీలించారు. వెంకట ప్రసాద్ ప్రతిభావంతుడైన క్రీడాకారుడని, త్వరగా కోలుకొని మళ్లీ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా క్రీడా శాఖ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.కాశీ హుస్సేన్, ఇ.మొగిలి, ఆదినారాయణ, జస్వంత్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా స్కూల్‌లో అలరించిన 'గ్రాడ్యుయేషన్ డే'

- చిన్నారుల ముఖాల్లో విరిసిన ఆనందం.. ఘనంగా పట్టాల ప్రదానం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22 ,ప్రజాజ్యోతి,** భద్రాచలం పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ విద్యా స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు సాధించిన అద్భుత విజయాలను స్మరించుకుంటూ, వారిని పై తరగతులకు సాగనంపే క్రమంలో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలకు శ్రీ విద్యా స్కూల్స్ చైర్మన్ ఎల్.ఎన్. ఎం.వి. చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పట్టాలు (సర్టిఫికెట్లు) అందజేసి అభినందించారు. యూనిఫాంలు ధరించి, పట్టాలు అందుకున్న చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకకు అతిథులతో పాటు తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, అభినందనల మధ్య వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

## కౌన్సిలర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** ఇల్లందు పర్యటనలో భాగంగా బుధవారం ఇల్లందు మున్సిపల్ సమావేశ మందిరంలో నూతన పాలకవర్గ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల సన్మాన కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 18 వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి మణికిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంత్రి వార్డు కౌన్సిలర్ కు చీర అందజేసి ఆశీర్వదించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల మధ్యలో ఉండి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## ధ్యానం – ఆరోగ్యం, ఆత్మజ్ఞానానికి మార్గం

- జ్ఞాన సప్తాహం సందర్భంగా మందలపల్లి లో అవగాహన ర్యాలీ



**దమ్మపేట,ఏప్రిల్.22,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో మందలపల్లి పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న 7 రోజుల జ్ఞాన సప్తాహం కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాధకులు మాట్లాడుతూ, ధ్యానం చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని, తద్వారా ఆత్మజ్ఞానం తో పాటు శారీరక ఆరోగ్యం కూడా లభిస్తుందని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న వారు "జీవహింస వద్దు – శాఖాహారం ముద్దు", "ఏ జీవిని చంపే హక్కు ఎవరికి లేదు", "ప్రతి జీవిని ప్రేమించాలి" వంటి నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. మానవులందరూ శాఖాహారాన్ని ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని సప్తాహం ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

# భానుడి ...ప్రతాపం..

- రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న మండల వాసులు
- జాగ్రత్తలు అవసరమంటున్న వైద్య నిపుణులు



**చర్ల, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో "భానుడి ప్రతాపం" రోజురోజుకీ పెరుగుతూ ఉన్నది. ఏప్రిల్ నెలలోనే భానుడు భగభగలుగా మండుతూ ఉండటంతో వేసవి తాపంతో ఉష్ణోగ్రతలు పెరుగుతూ మండల వాసులు ఎండలకు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతున్నది. ఉదయం 8 గంటల నుండి ఎండ తీవ్రత మొదలవుతున్న సందర్భంలో రోజువారి పనులు చేసుకునే వారు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు .రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతూ నలబై డిగ్రీలు వరకు చేరుతూ ఉండటం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నట్లు మండలంలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నాయి. ఈ సందర్భంగా ఎండాకాలంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి మనల్ని మనం వడదెబ్బ తగలకుండా ఎలా కాపాడుకోవాలని అంశంపై చర్ల మండల సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వడదెబ్బ లక్షణాలు ఏమిటి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** శరీర ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పెరగడం (104 ఎఫ్ కంటే ఎక్కువ), తీవ్రమైన తలనొప్పి, కళ్లు తిరగడం, వాంతులు అవ్వడం, చర్మం ఎర్రబడటం, గుండె వేగంగా కొట్టుకోవడం స్పృహ తప్పడం వంటివి వడదెబ్బ ప్రధాన లక్షణాలు.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వడదెబ్బ తగిలితే ఏమి చేయాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** బాధితుడిని వెంటనే నీడ ఉన్న చల్లని ప్రదేశానికి చేర్చాలి. తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి. గాలి తగిలేలా చూడాలి. స్పృహలో ఉంటే ఓఆర్ఎస్ , కొబ్బరి నీళ్లు లేదా మజ్జిగ తాగించాలి. పరిస్థితి విషమిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వడదెబ్బ తగలకుండా ఏమేమి జాగ్రత్తలు పాటించాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ధరించాలి. లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరం.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ఎండాకాలం ఎలాంటి జాగ్రత్తలు అవసరం?**

**డాక్టర్ సాయి వర్ధన్:** దాహం వేయకపోయినా తరచుగా నీళ్లు తాగుతుండాలి. ఇంటి కిటికీలకు పరదాలు వేసి గదులు చల్లగా ఉండేలా చూసుకోవాలి. వ్యాయామం వంటి శ్రమతో కూడిన పనులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లోనే చేసుకోవాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వృద్ధులు, పిల్లలు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** పిల్లలు, వృద్ధులకు రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వారిని ఎండలో అస్సలు బయటకు పంపకూడదు. వారికి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇస్తూ, శరీరం డీహైడ్రేషన్ కాకుండా జాగ్రత్త పడాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: హీట్ వేవ్ నుండి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలి. గాలి ఆడే గదుల్లో ఉండాలి. ప్రయాణాల్లో తప్పనిసరిగా వాటర్ బాటిల్ వెంట ఉంచుకోవాలి. శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా దుస్తులు వేసుకోవాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: షుగరు, బీపీ, కిడ్నీ తదితర దీర్ఘకాలిక వ్యాధుల వారు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** షుగరు, బీపీ, కిడ్నీ తదితర దీర్ఘకాలిక వ్యాధుల వారు మందులను క్రమం తప్పకుండా వాడాలి. కిడ్నీ వ్యాధిగ్రస్తులు నీటి వినియోగంపై వైద్యుల సలహా తీసుకోవాలి. ఏదైనా అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే డాక్టరును సంప్రదించాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ఎండాకాలం ఎటువంటి ఆహారం తీసుకోవాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** మజ్జిగ, రాగి అంబలి, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు తినాలి. మసాలాలు, వేపుళ్లు, నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: బాడీ డీహైడ్రేషన్ అయితే ఏమి చేయాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** శరీరంలో నీటి శాతం తగ్గితే వెంటనే ఓఆర్ఎస్ కలిపిన నీరు తాగాలి. గ్లూకోజ్ నీరు తీసుకోవడం వల్ల కోల్పోయిన లవణాలు తిరిగి లభిస్తాయి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ప్రయాణాలలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** ఎండ తీవ్రత తక్కువగా ఉన్న సమయంలోనే ప్రయాణించాలి. కారులో ప్రయాణిస్తున్నప్పుడు పిల్లలను లేదా పెంపుడు జంతువులను పార్క్ చేసిన కారులో వదిలి వెళ్లకూడదు. ప్రయాణంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట ఉంచుకోవాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ఎండాకాలం ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది?**

**డాక్టర్ సాయి వర్ధన్:** వడదెబ్బతో పాటు చర్మ సంబంధిత వ్యాధులు (చెమటకాయలు, అలర్జీలు), కామెర్లు, టైఫాయిడ్, అతిసారం (డయేరియా) , కళ్ల కలక వచ్చే అవకాశం ఉంది.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: రోజు ఎన్ని లీటర్ల నీరు త్రాగాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** ఆరోగ్యవంతులైన పెద్దలు రోజుకు కనీసం 3 నుండి 4 లీటర్ల నీరు త్రాగాలి. ఎండలో పని చేసే వారు మరికొంత అదనంగా తీసుకోవాలి. అయితే కిడ్నీ సమస్యలు ఉన్న వారు డాక్టర్ సూచించిన మేరకే నీరు తాగాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వేసవికాలంలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు షుగర్ లెవెల్స్ హెచ్చుతగ్గులు ఎందుకు వస్తాయి?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు శరీరంపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా చెమట ఎక్కువగా పడటం వల్ల డీహైడ్రేషన్ (నీరు తగ్గడం) ఏర్పడుతుంది. దీంతో రక్తంలో గ్లూకోజ్ సాంద్రత మారుతుంది. అలాగే ఆహారపు అలవాట్లు మారడం, శరీర శ్రమ తగ్గడం లేదా ఎక్కువ కావడం, ఇన్సులిన్ ప్రభావం వేడి వల్ల మారడం వంటి కారణాల వల్ల షుగర్ లెవెల్స్ అస్థిరంగా మారుతాయి. కొంతమందిలో షుగర్ పెరగడం, మరికొంతమందిలో తగ్గిపోవడం జరుగుతుంది.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: మధుమేహ వ్యాధి కలవారు వేసవిలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్:** వేసవిలో షుగర్ ఉన్నవారు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం రోజుకు తగినంత నీరు తాగాలి డీహైడ్రేషన్ రాకుండా జాగ్రత్త వహించాలి. సూర్య కిరణాల ప్రభావం ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లడం తగ్గించాలి.సమయానికి ఆహారం తీసుకోవాలి, భోజనం మానకూడదు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం (కూరగాయలు, పండ్లు) తీసుకోవాలి. చల్లని పానీయాలు పేరుతో చక్కెర కలిగిన డ్రింక్స్ తీసుకోవద్దు.డాక్టర్ సూచించిన విధంగా మందులు, ఇన్సులిన్ సరిగ్గా తీసుకోవాలి.తరచుగా షుగర్ లెవెల్స్ చెక్ చేసుకోవాలి.తేలికపాటి వ్యాయామం చేయాలి కానీ అధిక ఎండలో చేయకూడదు.పాదాల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఇన్ఫెక్షన్లు రాకుండా వేసవిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి షుగర్ రోగులు తమ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వేసవిలో యూరినరీ ఇన్ఫెక్షన్లు ఎందుకు ఎక్కువగా వస్తాయి?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** వేసవిలో ఎక్కువగా చెమటలు పడటం వల్ల శరీరంలో నీటి లోపం (డీహైడ్రేషన్) ఏర్పడుతుంది. దీంతో మూత్రం తక్కువగా వస్తుంది, బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఎక్కువ అవుతుంది. అందుకే యు టి ఐ లు పెరుగుతాయి.



**డాక్టర్ సాయి వర్ధన్**
చర్ల సిహెచ్ సి వైద్యాధికారి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: యూరినరీ ఇన్ఫెక్షన్ లక్షణాలు ఏమిటి?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** మూత్రం సమయంలో మంట ,నొప్పి , తరచుగా మూత్రం రావడం, కడుపు దిగువ భాగంలో పొత్తికడుపులో నొప్పి, కొన్ని సార్లు జ్వరం కూడా కనిపిస్తూ ఉంటుంది.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా ఎందుకు కనిపిస్తుంది?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** మహిళల శరీర నిర్మాణం కారణంగా బ్యాక్టీరియా సులభంగా మూత్రనాళంలోకి ప్రవేశిస్తుంది. అందుకే మహిళల్లో యు టి ఐ లు ఎక్కువగా ఉంటాయి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వేసవిలో యు టి ఐ లు ఇన్ఫెక్షన్స్ రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** రోజుకు కనీసం 3–4 లీటర్ల నీరు తాగాలి మూత్రం ఆపకుండా వెంటనే వెళ్లాలి. వ్యక్తిగత శుభ్రత పాటించాలి.వేడి వాతావరణంలో ఎక్కువసేపు చెమటతో ఉండకూడదు. కాటన్ దుస్తులు ధరించడం మంచిది

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ఆహారంలో ఏవైనా మార్పులు అవసరమా?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** అవును. ఎక్కువగా ద్రవాలు, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తీసుకోవాలి. మసాలా, జంక్ ఫుడ్ తగ్గించాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: యుటిఐ ని నిర్లక్ష్యం చేస్తే ఏమవుతుంది?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** ఇన్ఫెక్షన్ కిడ్నీలకు చేరి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి ప్రారంభ దశలోనే చికిత్స తీసుకోవాలి.

**ప్రజా జ్యోతి ప్రతినిధి: వేసవిలో ప్రజలకు మీ సందేశం ఏమిటి?**

**డాక్టర్ సాయి వర్ధన్ :** వేసవిలో నీరు ఎక్కువగా తాగడం, శుభ్రత పాటించడం అవసరం ఉంటే తప్ప బయటకి ఎండలో రావద్దని త్వరగా పనులు ముగించుకొని వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# రాజకీయ కీలు బొమ్మనా కొత్తగూడెం కమిషనర్..?

- అంబేద్కర్ విగ్రహాన్ని కమ్మివేసిన ఎర్ర పార్టీ జెండాల తోరణాలు
- ఫిర్యాదులపై స్పందన శూన్యం
- కమిషనర్ తీరుపై ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం
- మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగంపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు
- ఇదే ధోరణి కొనసాగితే కొత్తగూడెం అభివృద్ధి గాడి తప్పే ప్రమాదం
- ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్న డిమాండ్





**కొత్తగూడెం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)** కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ పార్టీ జెండాల తోరణాలతో కమ్మివేసిన ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తోరణాలు తొలగించాలని పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. రాజ్యాంగ రూపశిల్పి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ విగ్రహానికి కనీస గౌరవం ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని దళిత సంఘాల నాయకులు మండిపడుతున్నారు. కమిషనర్ రాజకీయ కీలు బొమ్మగా మారిపోయారా...? అంటూ ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తోరణాలతో కమ్మివేస్తూ రాజకీయ ప్రచార వేదికగా ఉపయోగిస్తున్నారని ఈ ధోరణి అన్ని వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సీనియర్ న్యాయవాదులు, దళిత నేతలు, సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాన్ని కమ్మివేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగూడెం మెయిన్ సెంటర్ లో గత నాలుగు రోజులుగా రాజకీయ జెండా తోరణాలతో మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని కమ్మివేసినప్పటికి ఇప్పటివరకు కొత్తగూడెం అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తోంది. కమిషనర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పట్టణంలో ఫుట్‌పాత్‌లు విపరీతంగా కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై స్పందన లేకపోవడం, ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోంది. ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే కొత్తగూడెం అభివృద్ధి గాడి తప్పే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రాథమిక సౌకర్యాల లోపం, ఆక్రమణల సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. కొత్తగూడెం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ యంత్రాంగ పనితీరును సమీక్షించాలని కోరుతున్నారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగూడెంలో కమిషనర్ పనితీరుపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. పరిపాలనలో వైఫల్యం, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం, ఫిర్యాదులను గాలికొదిలిన తీరుతో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం తారస్థాయికి చేరింది. అంబేద్కర్ విగ్రహ అవమానం ఘటనతో పరిస్థితి మరింత విషమించగా ఇలాంటి అధికారిని కొనసాగించడం సరికాదని ప్రజలు, దళిత సంఘాల నేతలు మండిపడుతున్నారు. వెంటనే కమిషనర్‌ను బర్తరఫ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

♦ **అంబేద్కర్ విగ్రహం వద్ద రాజకీయ ప్రదర్శనలకు చెక్ పెట్టాలి**

పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ రాజకీయ పార్టీ జెండాలు ఏర్పాటు చేయడంపై దళిత సంఘాల నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. జెండాలను వెంటనే తొలగించాలని మేయర్ మూడు గణేష్‌కు వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్‌కు ఇది అవమానమని పేర్కొంటూ భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా ప్రత్యేక నిబంధనలు ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని కోరారు. విగ్రహం వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల శివకుమార్, చదలవాడ సూరి, కరీష రత్నకుమారి, వేల్పుల భాస్కర్, గుండా రమేష్, మోదుగు జోగారావు, కనకం సూరిబాబు, సాగర్, మొగిలిపాక మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బాలికల హాస్టల్ లో బియ్యం మాయం?

- -సుమారుగా 4 బస్తాలను ఆటోలో తరలించిన వైనం!
- -అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకునేనా?

**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ఉండే హాస్టల్లో విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంతో భోజనాన్ని అందించడం జరుగుతుంది. కానీ కొంతమంది ఎస్టి బాలికల వసతి గృహ వార్డెన్ లుగా కొనసాగుతున్న వారి నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టే పరిస్థితి కనిపించడం లేదు. విద్యార్థులకు ఉదయం టిఫిన్ తో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కానీ కొన్ని ఎస్టీ బాలికల హాస్టల్ లో విద్యార్థుల హాజరు శాతాన్ని ఎక్కువగా చూపించి వారికి కేటాయించే బియ్యాన్ని పక్కదారి పట్టించి, ఆ బియ్యాన్ని ఎంచక్కా బయట వ్యక్తుల ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయ కూత వేటు దూరంలో ఉన్న ఓ ఎస్ టి బాలికల హాస్టల్ లో విద్యార్థులకు అందించే సన్నబియాన్ని బుధవారం మధ్యాహ్నం సుమారుగా 2 నుండి 3గంటల సమయంలో బయటకు పంపించినట్లు పక్కా సమాచారం. విద్యార్థులకు నేటి నుండి సెలవులను ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గతంలో నుండి పక్కన పెట్టిన రేషన్ బియ్యాన్ని ఓ ఆటోలో 4బస్తాలను తరలించినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇలా విద్యార్థులకు కడుపునిండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం పెట్టాల్సిన సదరు వార్డెన్ విద్యార్థుల హాజరు శాతాన్ని తప్పుగా చూపించి దాచిపెట్టిన బియ్యాన్ని హాస్టల్ కు సెలవులు ప్రకటించడంతో ఒకరోజు ముందుగానే వాటిని ఆటోలో అక్రమంగా తరలించినట్లు సమాచారం. ఆ హాస్టల్ లో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే అసలు హాస్టల్ నుంచి విద్యార్థులకు అందించాల్సిన సన్నబియ్యం బయటకు వెళ్లిందా లేదా అనేది స్పష్టత వచ్చే అవకాశం లేకపోలేదని పలువురు కోరుతున్నారు. ఎస్టి బాలికల హాస్టల్ లో అక్రమంగా మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల సమయంలో ఆటోలో 4 బస్తాల బియ్యాన్ని తరలించిన ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వినతి



**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** ఇల్లందులో గత కొన్ని ఏళ్ల నుండి జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ బుధవారం ఇల్లెందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇల్లందులో గత కొన్ని ఏళ్ల నుండి వివిధ పత్రికలు, చానల్ లలో రిపోర్టర్లుగా కొనసాగుతూ, మధ్యతరగతి కుటుంబాలుగా కొనసాగుతూ, కనీసం ఇండ్లు లేక కిరాయిండ్లలో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. త్వరితగతిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంలో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే అంశం ఉందని, త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తాడూరు శేఖర్, సీనియర్ జర్నలిస్టులు బత్తుల రాధాకృష్ణ, సరికొండ ప్రసాద్, సాధనపల్లి వివేకానంద, ధారావత్ వీరన్న, దాస్యం సురేంద్రబాబు, కల్లేపల్లి రవి, గుగులోతు రాజేష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కుంజ పోతురాజు పార్థివ దేహానికి మంత్రి తుమ్మల నివాళులు



**దమ్మపేట,ఏప్రిల్.22,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన కుంజ పోతురాజు మృతిచెందిన విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు ఉదయం గ్రామానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ పోతురాజుతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్న మంత్రి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పోతురాజు రాజకీయంగా తనతో కలిసి నడిచిన వ్యక్తి అని, ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.మంత్రి వెంట దమ్మపేట ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఇల్లందు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 13వ వార్డులో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిరుపేదలు, అర్హులైన కుటుంబాలకు కేటాయించాల్సిన ఇండ్లను కొంతమంది కమిటీ సభ్యులు తమ కుటుంబ సభ్యులు, సన్నిహితులకు మాత్రమే కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన అర్హులైన కుటుం బాలకు ఇళ్ల నిర్మాణం ఇప్పటివరకు ప్రారంభం కాలేదని, మరికొన్ని మధ్యలోనే నిలిపివేశారని, ఇందులో వికలాంగుల కుటుంబాలు కూడా ఉన్నారని గుర్తు చేశారు. ఈ విషయంపై కమిటీ సభ్యులను అడిగితే కొన్ని ఇండ్లకు మాత్రమే ఫండ్స్ ఉన్నాయని, కాంట్రాక్టర్ లేరని తప్పించుకుంటున్నారని తెలిపారు. కొందరి పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్న 13వ వార్డు ఇందిరమ్మ కమిటీని రద్దు చేసి, కొత్త కమిటీని నియమించాలని కోరారు. తమ ప్రాంతం నిర్వాసిత కాలనీ అని పేరుకు మాత్రమేనని, ఇంకా చాలామంది అర్హులైన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పరిహారం అందలేదని, ఇల్లు కట్టుకోవడానికి ప్లాట్లు లేని వారు ఉన్నారన్నారు. అర్హులైన అందరికీ పశువుల కొట్టాలు కేటాయించలేదని, కేటాయించిన కొంతమంది పశువుల కొట్టాలను కూడా దౌర్జన్యంగా ధ్వంసం చేసి చిట్టి అడవిగా మార్చడం జరిగిందని పేర్కొన్నారు. చిట్టి అడవి కారణంగా కోతులు, పాముల బెడదతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ చిట్టి అడవిని తొలగించి అర్హులైన నిర్వాసితులకు ప్లాట్లు, పశువుల కొట్టాలకు కేటాయించాలని కోరారు. సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు మంత్రి సూచించారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా – కవిత కొత్త పార్టీలో చేరనున్న పానుగంటి కుటుంబం



**దమ్మపేట, ఏప్రిల్. 22, (ప్రజాజ్యోతి):** అచ్చ్యుతాపురం గ్రామానికి చెందిన పానుగంటి ప్రసాద్, పానుగంటి లోకేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కల్వకుంట్ల కవిత ఏప్రిల్ 25, 2026న ప్రారంభించబోయే నూతన రాజకీయ పార్టీలో చేరాలని నిర్ణయించారు.అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్, కంటే కేశవ గౌడ్ ఆధ్వర్యంలో కవిత సమక్షంలో వీరి చేరిక జరుగనుంది. ఈ విషయంపై ఈరోజు జరిగిన సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి పోతురాజు, కుర్సం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.